క్లుప్తంగా

చింతలపూడి ట్రస్టు ఆధ్వర్యంలో సరుకుల పంపిణీ



పిడుగురాళ్ల: పట్టణంలోని సుందరయ్య కాలనీలో చింతలపూడి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆట ఆడి గెలిచిన వారందరికి సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ మాట్లాడుతూ సుందరయ్య కాలనీ వాసులకు చింతలపూడి చారిటబుల్ ట్రస్టు తరపున అండగా ఉంటామని తెలియజేశారు. అంతేకాకుండా సుందరయ్య కాలనీ ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

కార్తీకమాస ప్రత్యేక పూజలు



పిడుగురాళ్ల: పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలలోలలలలలలకోటి దీపోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు తాటికొండ చిన్న ఆంజనేయులురెడ్డి పాల్గొని శివలింగానికి అభిషేకం నిర్వహించారు. అదేవిధంగా మాజీ జెడ్పీటీసీ వీరభద్రుని రామిరెడ్డి శివలింగానికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమం ఆలయ కోశాధికారి భవిరిశెట్టి శ్రీనివాసరావు దంపతలు, ఆలయ భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పూజారులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

చోరీ కేసులో నిందితుల అరెస్ట్

నకరికల్లు: చోరీ కేసులో నిందితులను అరెస్ట్ చేసి నగదు రికవరీ చేసినట్లు ఎస్ఐ ఏ బాలకృష్ణ బుధవారం తెలిపారు. మండలంలోని దేచవరం గ్రామంలో సెప్టెంబర్ 6వ తేదీన మణికంఠ పెస్టిసైడ్స్‌లో చోరీకి పాల్పడి రూ.1.50 లక్షల నగదు అపహరించారని అన్నారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టి నిందితులను గుర్తించామన్నారు. దొండేటి వెంకటేశ్వర రెడ్డి, మున్నంగి కిశోర్‌రెడ్డి, ఇర్లా దుర్గాప్రసాద్‌లను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.1.20 లక్షలు రికవరీ చేసినట్లు తెలిపారు.

అన్ని వర్గాలకు న్యాయం చేసిన ప్రభుత్వం

పిడుగురాళ్ల: రాష్ట్రంలోని అన్ని వర్గాలకు న్యాయం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ద్వారానే జరిగిందని మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు అన్నారు. పట్టణంలోని 7వ సచివాలయంలో 11, 12 వార్డులకు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వార్డులోని ప్రజలు జగనన్న సంక్షేమ పథకాల గురంచి చెబుతున్నారని, అదే విధంగా నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరు మరలా సీఎంగా జగన్‌మోహన్ రెడ్డి, ఎమ్మెల్యేగా కాసు మహేష్‌రెడ్డి కావాలని కోరుకుంటున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టీఏ మాజీ కమిషనర్ రేపాల శ్రీనివాసరావు, పట్టణ కన్వీనర్ చింతా వెంకట రామారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి, మార్కెట్ యార్డు చైర్మన్ కొమెర వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



7వ సచివాలయం వద్ద అభివృద్ధి, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు



వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తున్న మున్సిపల్ చైర్మన్ చిన ఏసోబు, పట్టణ అధ్యక్షుడు శ్రీను



రెంటాలలో సంక్షేమ పథకాల లబ్ధిబోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ మాజీ సభ్యుడు భాస్కర్‌రెడ్డి



సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులు



అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాల బోర్డును ఆవిష్కరించిన నాయకులు, అధికారులు



అడిగొప్పలలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

రాష్ట్రానికి జగనన్న మళ్లీ సీఎం కావాలి

మాచర్ల: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రూ.2లక్షల 40వేల కోట్లు సంక్షేమ పథకాల ద్వారా నేరుగా ప్రజల ఖాతాలలో వేసి, మరోవైపు అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని, మళ్లీ మీ అందరి ఆశీస్సులతో సీఎం అయితే పేద ప్రజలు సంక్షేమ పథకాలు పొందగలుగుతారని మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, 20వ వార్డుకు చెందిన మాచర్ల సుందరరావు, పట్టణ అధ్యక్షులు పోలా శ్రీనివాసరావు, మాజీ చైర్మన్ తురక కిషోర్, అబ్దుల్ జలీల్‌లు అన్నారు. బుధవారం మాచర్ల పట్టణంలోని 18, 20 వార్డులకు 10వ సచివాలయ పరిధిలో రాష్ట్రానికి సీఎం జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. సీఎం జగన్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్నారన్నారు. మాచర్ల పట్టణంలో వారు ఇంటింటి ప్రచారం చేపట్టారు. సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే జగన్‌ను సీఎం చేసి జే జేలు పలకాలంటూ వారు ప్రతి ఇంటి వద్ద ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, కౌన్సిలర్ కరిముల్లా, మందా సంతోష్, వేల్పుల గురవయ్య, పార్టీ నాయకులు మార్బుల్ జాని, కొమెర కాశయ్యతో పాటు రాష్ట్ర డైరెక్టర్లు బూదాల మరియమ్మ, ఉప్పలపాటి జాని, వలంటీర్లు, గృహ సారథులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి గడపకు జరిగిన మేలు వివరించాలి

రెంటచింతల: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా గ్రామంలోని ప్రతి గడపకు జరిగిన మేలును ప్రజలలోకి తీసుకువెళ్లాలని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు భాస్కర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బ్రహ్మారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రజలకు జగన్ అవసరం ఎందుకు అనే కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని రెంటాల గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు సర్పంచ్ కిరణ్‌కుమార్, పార్టీ నాయకులతో కలిసి ప్రచార కిట్లను పంపిణీ చేసి మాట్లాడారు. గ్రామంలోని ఇంటింటికి వెళ్లి సీఎం జగన్ గ్రామానికి పలు సంక్షేమ పథకాల ద్వారా ప్రత్యక్షంగాను, పరోక్షంగాను మొత్తం రూ.29.09 కోట్లు లబ్ధిదారులకు అందజేసినట్లు తెలపాలన్నారు. ముందుగా గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేసి, వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కటికల భాగ్యమ్మ, జేసీఎస్ మండల కన్వీనర్ పమ్మి సీతారామి రెడ్డి, పార్టీ నేతలు పాతపాటి పిచ్చిరెడ్డి, జక్కి రెడ్డి, లచ్చిరెడ్డి, ఇగుటూరి శ్రీనివాసరెడ్డి, నవులూరి రంగారెడ్డి, గాలి లక్ష్మారెడ్డి, సిద్దవటం కోటిరెడ్డి, పమ్మి గురువారెడ్డి, పేర్ల ముత్తయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

దుర్గి: మండల పరిధిలోని అడిగొప్పల గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం గ్రామంలో ప్రతి గడపకు ముఖ్యమంత్రిగా జగన్ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పార్టీ నేతలు వివరించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ రాబోవు ఎన్నికలలో నూటికి నూరు శాతం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నలబోతు వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ షేక్ హుస్సేన్, సచివాలయ కన్వీనర్లు రాయల మధుబాబు, అంబారావు, పార్టీ నాయకులు షేక్ నాగుల మీరా, షేక్ సుభాని పాల్గొన్నారు.

యువత ఓటు హక్కును వినియోగించుకోవాలి



ఓటు హక్కు వినియోగంపై విద్యార్థులకు వివరిస్తున్న నోడల్ అధికారి జోసఫ్ కుమార్

మాచర్ల రూరల్: అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొంది దానిని వినియోగించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత యువతపై ఉందని స్వీప్ నోడల్ అధికారి, డ్వామా పీడీ జోసఫ్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని న్యూటన్స్ ఇంజనీరింగ్ కాలేజిలో ఫారం 6, ఫారం 7, ఫారం 8పై విద్యార్థులకు వివరించారు. నేటి యువత ఓటు హక్కు పొందటంతో పాటు వినియోగించుకోవటంలో వెనుకబడి ఉంటున్నారని, దేశానికి దిక్సూచి లాంటి యువత ఓటు హక్కును వినియోగించుకోవటంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఈవీ రమణబాబు, న్యూటన్స్ కాలేజి కరస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ జగదీష్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ షేక్ బాషా తదితరులున్నారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

పిడుగురాళ్ల: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సమావేశ మందిరంలో కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు అన్నారు. ఈ సమావేశం ఉదయం 11.30 గంటలకు నిర్వహించటం జరుగుతుందని, కౌన్సిల్ సభ్యులందరు హాజరుకావాలని ఆయన సూచించారు.

వైఎస్సార్‌సీపీతోనే గురజాల నియోజకవర్గం అభివృద్ధి

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



వై ఏపీ నీడ్స్ జగన్ కరపత్రాన్ని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్లరూరల్: 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు గురజాల నియోజకవర్గానికి చేయని అభివృద్ధిని నాలుగున్నర సంవత్సరాల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసి చూపించిందని గురజాల నియోజకవర్గ శాసన సభ్యులు ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి అన్నారు. మండలంలోని తుమ్మలచెరువు గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... గురజాల నియోజకవర్గానికి మూడుసార్లు ఎమ్మెల్యేగా ఉన్న యరపతినేని శ్రీనివాసరావు ఎలాంటి అభివృద్ధి చేయాలేదని, నాలుగున్నర ఏళ్లలో అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించామన్నారు. పిడుగురాళ్ల మండలంలోని పరిసర ప్రాంతంలో రూ.500 కోట్లతో 600 పడకల హాస్పటల్ నిర్మిస్తున్నామని, మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ, హాస్పటల్ అందుబాటులోకి రానున్నాయన్నారు. ఇప్పుడు మీ గ్రామం సమీపంలోనే 600 పడకల హాస్పటల్ అందుబాటులోకి రానుందన్నారు. నవరత్నాల ద్వారా రూ.47 కోట్ల కరాలపాడు గ్రామానికి లబ్ధి చేకూరిందన్నారు. ఎవరు మంచి చేశారో, ఎవరు అభివృద్ధి చేశారో ప్రజలే గమనించాలని అన్నారు. అనంతరం కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన, సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కాశయ్య, మండల కన్వీనర్ చల్లా పిచ్చిరెడ్డి, ఎంపీపీ అల్లు సత్యవతి, పిచ్చిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ వీరభద్రుని రామిరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ ముడేల వెంకటేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ గార్లపాటి వెంకటరెడ్డి, సర్పంచ్ భైరపోగు కుమారిఏలయ్య, జేసీ కన్వీనర్ యల్లారెడ్డి, ఉప సర్పంచ్ రాగిడి రాజారావు, ఎంపీటీసీ హస్సాన్‌వలి, మాజీ సర్పంచ్ ఉమామహేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దావా సమన్లు

IN THE COURT OF THE I ADDL. SENIOR CIVIL JUDGE : GUNTUR

O.S. No. 317 / 2018

Between:
State Bank of India, RACPC, Guntur (Previously State Bank of Mysore, Guntur Branch,Guntur Amalgamated into State Bank of India)Rep. by its Chief Manager ..Plaintiff

And

Sayyed Mabu Saida & Another ..Defendants

To,
D-1 Sayyed Mabu Saida, S/o Meera Saheb R/o. 16-6352,Anjaneya Hospital Back side,Piduguralla, Guntur Dist., Presently Paradu Dis.

[illegible] ది. 29-12-2023న ఉదయం 10-30గం.లకు [illegible]

కె.వి.ఆర్.హెచ్. ప్రసాద్
వాది తరఫు అడ్వకేట్, గుంటూరు. సెల్: 9849084816

కారెంపూడిలో స్వీప్‌పై అవగాహన ర్యాలీ

కారెంపూడి: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్, ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్)పై కారెంపూడిలో బుధవారం సాయంత్రం అధికారులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి జి.జోసెఫ్‌కుమార్, తహసీల్దార్ జి.శ్రీనివాసు, ఈఓపీఆర్డీ పి.సత్యప్రసాద్, డీటీ కీర్తిసుధా మాధురి గ్రామ రెవెన్యూ సహాయకులు, బీఎల్‌వోలు తహసీల్దార్ కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరు ఓటు హక్కును పొందాలని నినాదాలు చేశారు. మండల ప్రత్యేక అధికారి డ్వామా పీడీ జోసెఫ్ కుమార్, తహసీల్దార్ శ్రీనివాసు మాట్లాడుతూ డిసెంబర్ 2, 3 తేదీలలో బీఎల్‌వోలు గ్రామాలలో వారి వారి పోలింగ్ బూత్‌లలో ఉంటారన్నారు. ఆ బూత్ పరిధిలోని ఓటర్లు ఓటర్ల జాబితాలో తమ పేర్లలో మార్పులు, చేర్పులు ఏమైనా ఉంటే చేయించుకోవచ్చన్నారు. కొత్తగా ఓటు హక్కు పొందడానికి కూడా అవకాశం ఉందన్నారు. ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఓటు హక్కు ఉన్న అందరూ కూడా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ముఖ్యంగా ఓటర్లు విద్యావంతులు కావాల్సిన అవసరం ఉందన్నారు.



ర్యాలీలో మండల ప్రత్యేక అధికారి జోసెఫ్‌కుమార్, తహసీల్దార్ శ్రీనివాసు తదితరులు

భూ రీ సర్వేను వేగవంతం చేయండి

ఆర్డీఓ జి.వి.రమణకాంత్‌రెడ్డి



తహసీల్దార్ కార్యాలయం సందర్శించిన ఆర్డీఓ రమణకాంత్‌రెడ్డి

దుర్గి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీ సర్వేను వేగవంతంగా నిర్వహించాలని గురజాల ఆర్డీఓ జి.వి.రమణకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతులు రెవెన్యూ, సర్వే విభాగ అధికారులకు సహకరించి తమ భూములను సర్వే చేయించుకోవాలని కోరారు. ప్రస్తుతం మండల పరిధిలోని ఆత్మకూరు, దారివేముల గ్రామాలలో నిర్వహిస్తున్న రీ సర్వే గురించి సిబ్బందిని పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. జగనన్న శాశ్వత భూ హక్కుపై రైతులకు అవగాహన కల్పించాలని వీఆర్‌ఓలకు, గ్రామ సర్వేయర్లకు సూచించారు. సర్వే సమయంలో పొలం హద్దుదారులు, రైతులు అందరూ పాల్గొనేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జి.రమేష్ కుమార్, మండల సర్వేయర్ జగపతి, పలు గ్రామాల వీఆర్‌ఓలు, సర్వేయర్లు, రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



అన్నం పరబ్రహ్మ స్వరూపం

సత్రశాల(రెంటచింతల): అన్నం పరబ్రహ్మ స్వరూపమని భక్తులకు అన్నదానం చేస్తే భగవంతునికి సేవ చేసినట్లేనని దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్ బద్దూరి బ్రహ్మారెడ్డి గురుస్వామి అన్నారు. బుధవారం కార్తీకమాసం సందర్భంగా మండలంలోని సత్రశాలలోని ప్రముఖ శైవక్షేత్రం గంగా భ్రమరాంబ సమేత మల్లిఖార్జునస్వామి దేవస్థానంలో స్వామివారిని దర్శించుకున్న వివిధ మాలధారులకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కారంపూడి బ్రాంచి-19821

సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

తేది: 22-08-2023
ప్రదేశము: కారంపూడి

[illegible]

[illegible]	22-08-2023 నాటికి బకాయి మొత్తం	30-06-2023 నుండి 07-08-2023 వరకు వర్తించని వడ్డీ	అపరాధ వడ్డీ (బాకీ)	బ్యాంక్ ఖర్చులు / ఛార్జీలు	మొత్తం బకాయి
ABPTL (198230100141146)	రూ. 4,25,760.16/-	రూ. 25,069/-	0.00	0	రూ. 4,50,829.16/-

[illegible]

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రత్యేక ఓటర్ల నమోదును సద్వినియోగం చేసుకోండి

- డిసెంబర్ 2,3 నమోదుకు 46 ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు
- మున్సిపల్ కమిషనర్ ఈవీ రమణబాబు



మాచర్ల: రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 2,3 తేదీలలో ప్రత్యేక కేంద్రాల ద్వారా ఓటర్ల నమోదు, తొలగింపు, సవరణలను ప్రజలంతా ఉపయోగించుకునే అవకాశం ఉందని మున్సిపల్ కమిషనర్ ఈవీ రమణబాబు చెప్పారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వారి నుంచి ఓటు లేని ప్రతి ఒక్కరూ ఓటును పొందే అవకాశం ఉందన్నారు. మొత్తం పట్టణంలో 46 ప్రత్యేక కేంద్రాల వద్ద బీఎల్‌వోలు, సిబ్బంది నూతన ఓటర్ల స్వీకరణ, సవరణ తదితర కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈ ప్రత్యేక అవకాశాన్ని భారీ స్థాయిలో జయప్రదం చేయాలన్నారు. శని, ఆదివారాలలో నిర్వహించే కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవచ్చునన్నారు. మరిన్ని వివరాలకు ఆయా సచివాలయాలు, మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి వివరాలు తెలుసుకోవాలన్నారు.

ఉపాధి హామీ పనుల తనిఖీ



ప్రజా వేదికలో ఉపాధి పనులను తనిఖీ చేస్తున్న డ్వామా పీడీ జోసెఫ్‌కుమార్, అధికారులు

కారెంపూడి: మండలంలో 2022–23 ఆర్థిక సంవత్సరంలో జరిగిన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పనులపై డ్వామా పీడీ జోసెఫ్ కుమార్ బుధ వారం సాయంత్రం ప్రజా వేదిక నిర్వహించి సామాజిక తనిఖీలు నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన ప్రజా వేదికలో గ్రామాల వారీగా జరిగిన ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్ రిపోర్టులను పీడీ తనిఖీ చేశారు. మొత్తం రూ.4.57 లక్షల విలువైన 437 పనులపై నివేదికలను పీడీ, అధికారులు పరిశీలించారు. అక్రమాలు జరిగాయని భావించి రూ.42 వేలు రికవరీకి పీడీ ఆదేశించారు. అలాగే విధి నిర్వహణలో అలసత్వం చూపిన ఎఫ్ఏలు, టీఏలు కొందరికి రూ.9 వేలు జరిమానా విధించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ గతం కంటే పనులు మెరుగ్గా చేశారని రికార్డుల నిర్వహణ బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీలకు 100 రోజులు పని కల్పించాలని ఆదేశాలిచ్చారు. చెక్ డ్యాంలు, చెరువులు, కుంటలు బాగు చేసి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడంతో పాటు నీటి సంరక్షణా పనులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. డ్వామా ఏపీడీ సురేంద్రకుమార్, ఎంపీడీఓ జి.శ్రీనివాసరెడ్డి, ఎస్ఆర్‌పీ వెంకటేశ్వర్లు, ఏపీఓ ఏడుకొండలు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయాల ఉద్యోగులు, ఎఫ్ఏలు, టీఏలు ఉపాధిహామీ పథకం అమలులో పాలుపంచుకున్న వారంతా హాజరయ్యారు.

ప్రమాదవశాత్తు యువకుడు మృతి



బుడే మృతదేహం

మాచవరం: ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు రహదారి పక్కనే ఉన్న కందకంలో పడి యువకుడు మృతి చెందిన ఘటన మండల కేంద్రం మాచవరంలో మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దాచేపల్లి మండలం గామాలపాడు గ్రామానికి చెందిన షేక్ బుడే (27)కు మాచవరం మండలం తురకపాలెం గ్రామానికి చెందిన యువతితో రెండేళ్ల క్రితం వివాహం అయ్యింది. భార్య, కుమార్తెను తీసుకెళ్లేందుకు తురకపాలెం వస్తుండగా, మాచవరం పొలిమేరలో మలుపు వద్ద వాహనం అదుపు తప్పి కందకంలో పడిపోయాడు. తలకు తీవ్రగాయాలు కావడంతో ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. బుధవారం తెల్లవారుజామున స్థానికులు కందకంలో ద్విచక్ర వాహనం ఉండడాన్ని గుర్తించి, పరిశీలించగా యువకుడు మృతి చెందడాన్ని గమనించారు. విషయాన్ని పోలీసులకు తెలియజేశారు. మృతుని వద్ద లభించిన ఆధారాలతో బంధువులకు సమాచారం అందించారు. మృతుని సోదరుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.



